



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 12 మే 2025 - పేజీలు 8




# అగ్ని గుండం..!

సూర్య ప్రతాపానికి ఎండలు మండిపోతున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే అగ్నిగుంధాన్ని తలపిస్తున్నాయి. పెద్ద చిన్న, వృద్ధులు, యువతి, యువకులు అనే తేడా లేకుండా ఎండకు తల్లడిల్లి పోతున్నారు. మూగ జీవాలు, పక్షులు, నీరు లేక నోళ్లు తెరుస్తున్నాయి. వడదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు చెబుతున్నారు. గత రెండు రోజుల నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఎండలు తీవ్రంగా ఉన్నాయి. ఒక ప్రక్క ఉక్క పోత ఇబ్బంది పెడుతోంది. ఎండ తీవ్రతకు ఏసీలు కూడా మొరాయించే పరిస్థితి వచ్చింది. గర్భిణీలు, వృద్ధులు ఎండకు తల్లడిల్లి పోతున్నారు. పసిబిడ్డల్ని అరటి ఆకుల్లో పడుకోబెట్టే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉదయం 11 గంటలకే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. పలు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఏర్పడింది. ఈ ఎండల ప్రభావం మరో 15 రోజులు ఉంటుందని అంచనా వేస్తున్నారు. రోహిణి కార్తి వస్తే ప్రభావం మరింతగా ఉంటుందని చెబుతున్నారు..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

3 లో

# 72,519 మంది రైస్ కార్డ్ సేవలు వినియోగించుకున్నారు



- మే 15 నుంచి వాట్సప్ గవర్నన్స్ ద్వారా రేషన్ దరఖాస్తుల స్వీకరణ
- రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నూతన రైస్ కార్డుల జారీకి సంబంధించి మొత్తం ఆరు రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. ఆదివారం తెనాలిలో పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని నాదెండ్ల మాట్లాడుతూ ఈ సేవలను ఇప్పటివరకు 72,519 మంది వినియోగించుకున్నారని చెప్పారు. మే 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ (95523 00009 నంబర్‌కు "హలో" అని పంపి) ద్వారా కూడా ఇంటి నుంచే ఈ సేవలు పొందవచ్చును అని రాష్ట్ర ఆహార వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఈనెల 8వ తేదీ నుంచి నూతన రైస్ కార్డుల జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్న వారిని తొలగించడం , కార్డులను సరెండర్ చేయడం తదితర ఆరు రకాల సేవలు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఇందుకై దగ్గర్లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించ బడిందని, ఈనెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్సు ద్వారా కూడా ఈ సేవలను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. జూన్ మాసంలో స్మార్టు కార్డుల రూపంలో నూతన రైస్ కార్డులను ఉచితంగా అందరికి అందిస్తామన్నారు. 2024 ఎన్నికల నేపథ్యంలో నూతన కార్డుల జారీని నిలిపివేయాల్సినదిగా భారత ఎన్నికల సంఘం గత ఏడాది మార్చిలో ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. తదుపరి ఈ కేవైసీ తప్పని సరిగా నమోదు చేయాలని సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు నూతన కార్డుల జారీకి అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇకెవైసి ప్రక్రియ వల్ల నూతన రైస్ కార్డుల జారీ ఆలస్యం అయిందని, అయితే ఇప్పటి వరకు 95 శాతం మేర ఇకెవైసి ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో నూతన రైస్ కార్డుల జారీకి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 1,46,21,223 రైస్ కార్డులు ఉన్నాయని, ఈ కార్డుల ద్వారా దాదాపు 4,24,59,028 మంది తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు, 80 సంవత్సరాలు పైబడిన వారికి ఇకెవైసి చేయాల్సిన అవసరం లేదనే వెసులుబాటు కల్పించడం తో దాదాపు 6,45,765 మందికి ఇకెవైసి చేయడం జరగలేదన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం నుంచి కొత్త రైస్ కార్డు నమోదు తో పాటు ఆరు సేవలను అందిస్తున్నామన్నారు. మే 15 నుంచి ఇంటి నుంచే వాట్సప్ గవర్నన్స్ ద్వారా సేవలను పొందవచ్చు అన్నారు. ఇందుకుగాను 9552300009 నెంబర్ కు హలో అని మెసేజ్ చేసి కొత్త రైస్ కార్డు నమోదు తో పాటు ఆరు సేవలను వినియోగించుకోవచ్చు అన్నారు. సంస్కరణలో భాగంగా ఈ కేవైసీ పూర్తయిన అందరికీ ఉచితంగా కొత్త స్మార్ట్ కార్డు రూపంలో రేషన్ కార్డు అందించబడుతుందన్నారు. ఒకే కార్డులో కుటుంబ

మిగతా 3వ పేజీలో

## నేడు డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** ఈ నెల 12వ తేది సోమవారం గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రౌడీ షీటర్లు భూ దందాలకు పాల్పడితే కఠిన చర్యలు

**రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్**




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని,ఎలాంటి గొడవలకు, భూదందాలకు పాల్పడకూడదని మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. ఆదివారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, దౌర్జన్యాలకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపర చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీషీటర్లు విద్వేషాలు సృష్టించకుండా ఉండాలని, అన్ని వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలా కాకుండా గొడవలు సృష్టించి ప్రజలను భయాందోళనకు గురిచేస్తే పిడి యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా రౌడీషీటర్లు రౌడీయిజానికి పాల్పడినట్లు తమకు ఎవరైనా ఫిర్యాదు చేస్తే రౌడీషీటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నరసరావుపేటలో ఎస్ఆర్‌కెటిలో కార్డెన్ సెర్చ్



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి ఎస్ఆర్‌కెటి నందు ఆదివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. డి.ఎస్.పి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నరసరావుపేట సబ్ డివిజన్ పరిధిలోని 4 సిఐలు,14 మంది ఎస్సైలు, పోలీసు సిబ్బంది మరియు ఏఎన్ఎస్ సిబ్బందితో కలిసి ఈరోజు తెల్లవారుఝామున 4.30 గంటల నుండి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఈ కార్డెన్ సెర్చ్ లో భాగంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 41 మోటార్ సైకిల్లు, 1 కారు,1 ఆటో 10 రాడ్లు,కత్తులు పోలీసులు గుర్తించారు. నరసరావుపేట రూరల్ పోలీస్టేషన్ పరిధిలో ఎలాంటి సంఘటనలు జరగకుండా శ్రీ ఎస్పీ గారి ఆదేశాల మేరకు కార్డెన్ %డ% సెర్చ్ కార్యక్రమం చేపడుతున్నట్లు శ్రీ డీఎస్పీ తెలిపారు. పల్నాడు జిల్లా నరసరావు పేట సబ్ డివిజన్ నందు శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించిప్రజలకు మేమున్నాము అనే భరోసా కల్పిస్తున్నట్లు డిఎస్పీ నాగేశ్వర రావు తెలిపారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నందు డీఎస్పీ నాగేశ్వర రావు నరసరావు పేట 1వ పట్టణ సి.ఐ ఎం.వి. చరణ్ నరసరావు పేట 2వ పట్టణ సి.ఐ హైమారావు నరసరావు పేట రూరల్ సి.ఐ .రామకృష్ణ ట్రాఫిక్ సిఐ సిహెచ్.లోకనాథం ఎస్సై లు మరియు ఇతర పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఏఎన్ఎస్సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు మంచి రోజులు!



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** మొక్కవోని దీక్షతో... ప్రభుత్వాలు.. పాలకులు సహకరించక పోయినా సుదీర్ఘకాలం పోరాటం చేసిన (చేస్తున్న) ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు మంచి రోజులు రానున్నాయా..! అంటే అవుననే సంకేతాలు వస్తున్నాయి. ఏసీసీ భూముల అమ్మకంపై కార్మికులు హైకోర్టులో వేసిన కేసు ఇటీవల విచారణకు వచ్చింది. కేసు పూర్వపరాలను పరిశీలిస్తే కార్మికులకు నష్టపరిహారం రావడం షురూ. అయితే ఏసీసీ యాజమాన్యం ఇస్తుందా? లేక భూములు కొనుగోలు చేసిన బాలభాను ఎంటర్ప్రైజెస్, ఎన్నారైలు ఇస్తారా ? అనేది తెలియాల్సి ఉంది. కార్మికులకు నష్టపరిహారం ఇవ్వడం అనేది మాత్రం గ్యారెంటీ అని ఈ కేసు చూస్తున్న ప్రముఖ లాయర్లు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్ కు గురైన తర్వాత 2003 లో కలకత్తా డిఆర్టి కోర్టు కంపెనీ ఇండియన్ బ్యాంక్ కు బకాయి ఉందని తాడేపల్లి లో ప్రస్తుతం కార్మికులు దీక్షలు కొనసాగిస్తున్న ఫ్యాక్టరీ ఆస్తులను వేలం వేసింది. వేలంలో రూ 10 కోట్ల 92 లక్షల రూపాయలకు బాలభాను ఎంటర్ప్రైజెస్ పేరు మీద ఎన్నారైలు ఈ భూములను దక్కించుకున్నారు. సుమారు 137 ఎకరాల ఈ భూముల విలువ నేడు మార్కెట్ లో వందల కోట్ల విలువకు చేరుకుంది. వేలాన్ని నిలుపుదల చేయడానికి కార్మికులు కలకత్తా హైకోర్టులో వేసిన దావా ఫలితం ఇవ్వలేదు. అయితే ఈ కేసులో అదేకోర్టు తుది తీర్పు మాత్రం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు దేనని స్పష్టం చేయడం గమనార్హం. 2008 లో డి ఆర్ టి కోర్టు వేసిన వేలాన్ని రద్దు చేయడానికి కార్మికులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై రెండు నుంచి మూడు వాయిదాలు కూడా జరిగాయి. ఈలోగా తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగింది . కేసు విచారణ 10 సంవత్సరాల పైగా జాప్యానికి అదో కారణంగా ఉంది. ఉద్యమం అనంతరం ఈ కేసును తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు 2015లో బదిలీ చేశారు. హైకోర్టులో ఈ కేసు పలుమార్లు ట్రాక్ లోకి తీసుకురావడానికి ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు లాయర్ ద్వారా ప్రయత్నించారు. 2025 ఏప్రిల్ నెలలో హైకోర్టులో ఈ కేసు డివిజన్ బెంచ్ ఫైనల్ హియరింగ్ కు వచ్చింది. సుమారు 50 నిమిషాల పాటు వాద ప్రతి వాదనలు జరిగాయి. వేసవి సెలవులు అనంతరం ఈ కేసు విచారిస్తామని కోర్టు ప్రకటించింది. ఎన్నారై తరపున ఇరువురు లాయర్లు కూడా పాల్గొన్నారు. కోర్టులో ఎన్ఆర్ఐ తరపున అడ్వకేట్లు వాదించిన తీరును ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల తరపున లాయర్లు సమర్థవంతంగా తిప్పి కొట్టారు. ఏసీసీ ఫ్యాక్టరీ భూముల అమ్మకాల మీద తాము వేసిన కేసు ఓ కొలిక్కి వచ్చినట్టు కార్మికులు భావిస్తున్నారు. కార్మికులు తరపున వాదించిన లాయర్లు సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు నష్టపరిహారం మంజూరు పట్ల తమకు నూటికి నూరుశాతం నమ్మకం ఉందని, అయితే కార్మికులకు నష్టపరిహారం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లిస్తుందా? లేక భూములు కొనుగోలు చేసిన బాలభాను ఎంటర్ప్రైజెస్ తరపున ఎన్ఆర్ఐ చెల్లిస్తారా? అనేది రానున్న తీర్పు సారాంశం అని భావిస్తున్నారు. ఏది ఏమైనా మూడు దశాబ్దాల పాటు సుదీర్ఘకాలం సాగిన సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల పోరాటం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని నేటికీ సజీవంగా నిలిచింది. కార్మికులకు మంచి రోజులు రావాలని అందరం భావిద్దాం.

# ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి అనూహ్య స్పందన




**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకానికి శివాలయంలో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి అనుహ్య స్పందన వచ్చింది. తొలి దశలోనే గుండె సంబంధిత వ్యాధులను గుర్తిస్తే తేలికపాటి చికిత్సతో అరికట్ట వచ్చునని ఇంటర్వెన్షల్ కార్డియాలజిస్ట్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ శివ శ్రీనివాస్ రెడ్డి గుండం అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన పెదకాకానిలోని శివాలయంలో నారాయణ హాస్పిటల్ వారుఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శివ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో ఎక్కువ మంది పని ఒత్తిడి అనారోగ్యకరమైన జీవన విధానాల వలన గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని, అందుకే వయసుతో సంబంధం లేకుండా హార్ట్ ఎటాక్ లువస్తున్నాయన్నారు.ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకొని అవసరమైతే డాక్టర్ సలహా పై మందులు వాడాలని సూచించారు.డాక్టర్ సింధు మందాళ మాట్లాడుతూ 40 సంవత్సరాలు పైబడిన వారు తప్పనిసరిగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకొని తమ ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ వైద్య శిబిరంలో భక్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు

**రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్**

**మంగళగిరి, మేజర్ న్యూస్**

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరించారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ, రూరల్ సీఐ వై శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆదివారం మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకాని రాజ్ కమల్ రోడ్డు, హాయ్ ల్యాండ్ రోడ్, వెస్ట్ బైపాస్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న నిర్మానుష్యమైన ప్రదేశాలలో గస్తీ నిర్వహించి బహిరంగ మద్యపానం సేవిస్తున్న వ్యక్తులను మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తన సిబ్బంది సహాయంతో అదుపులోకి తీసుకున్నారు. ప్రజా జీవనానికి భంగం కలిగించే విధంగా బహిరంగ మద్యపానం చేయడం చట్టరీత్యా నేరమని, బహిరంగ మద్యపానం చేసేవారిని ఉపేక్షించేది లేదని రూరల్ ఎస్ఐ హెచ్చరించారు. రూరల్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని, బహిరంగ మద్యపానం సేవిస్తే కేసులు



నమోదు చేసి వాహనాలను సీజ్ చేసి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకట్ హెచ్చరించారు.

- బెంబేలెత్తుతున్న ప్రజలు
- నిప్పుల కొలిమే!
- వడదెబ్బతో ప్రాణాలకు హాని
- వేసవిలో జాగ్రత్తలు అవసరమంటున్న వైద్యులు



# అగ్ని గుండం..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో గత రెండు రోజుల ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. వేసవి తీవ్రత తారాస్థాయికి చేరుకోవడంతో ఎండలు అగ్ని గుండాన్ని దీంతో ప్రజానీకం పోతున్నారు. గత మూడు రోజుల నుంచి ఉదయం 7 గంటలకే భానుడు భగభగమండుతూ తన ప్రతాపాన్ని చూపిస్తుండంతో బయట వాతావరణం నిప్పుల కొలిమిలా మారుతోంది. మే నెలలో పగటి ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలకు పైగా నమోదవుతుండటంతో ఏసీలు, కూలర్లు వంటివి పెట్టుకోలేని సామాన్యులు వేసవి తాపాన్ని తట్టుకోలేక అల్లాడిపోతున్నారు. ఒక ప్రక్క ఎండ తీవ్రత మరో ప్రక్క కరెంటు లేక ఒక్క పోత వల్ల జనం అల్లాడి పోతున్నారు. మండే ఎండలతోపాటు వడగాడ్పులు కూడా పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, ఎండలో పనిచేసే కూలీలు, తప్పనిసరి పరిస్థితుల్లో బయట తిరిగేవారు, ప్రయాణికులు పడు తున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. ఎండలో తిరిగి వడదెబ్బకు గురైతే ప్రాణాలకే ప్రమాదమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ వేసవి తీవ్రత దృష్టిలో పెట్టుకుని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిర ్లక్ష్యంగా వ్యవహరిస్తే కొన్ని సందర్భాల్లో వడ దెబ్బకు గురై ప్రాణాల మీదకు తెచ్చుకున్నవారవుతారని వైద్యనిపుణులు హెచ్చరి స్తున్నారు. వేడివల్ల అనారోగ్య సమస్యలు అధిక ఉష్ణోగ్రతల వల్ల వాతావరణంలో తేమశాతం బాగా పెరిగిపోతుంది. ఎండలోకి వెళితే శరీర ఉష్ణోగ్రతలు పెరిగేలా చేస్తుంది. ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటీగ్రేడ్ దాటితే ప్రజలు అనారోగ్య సమస్యల బారినపడే ప్రమాదం ఉంది. వేసవి బారినపడినవారు సాధార ణంగా తలనొప్పి, చర్మవ్యాధులు, మూత్రకోశ వ్యాధు లతో బాధపడుతుంటారు. నాడీ వ్యవస్థ, రక్తనాళాలు సహజ స్థితిని కోల్పోతాయి. కొన్ని సందర్భాల్లో జీవక్రియలు పనిచేయకుండా పోతాయి. వేసవి ఉష్ణోగ్రతల వల్ల శరీరంలోని నీరు చెమట రూపంలో బయటకు వచ్చి అవిరైపోవడమే ఇందుకు కారణం. వేసవి వేడి వల్ల మనిషి త్వరగా అలసటకు గురవుతారు. కళ్లు తిరగడం, కాళ్లు లాగడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, కండరాలు పట్టేయడం వంటి సమస్యలు చుట్టుముడతాయి. కాబట్టి ఈ వేసవిలో ఎండ బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రయాణాల్లో జాగ్రత్త సుమా! వేసవిలో అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు వెళ్లకుండా ఉండటమే మంచిది. నగరాలు, పట్టణాల్లో విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, ఇతర పనులపై తిరిగేవారు ఎక్కువగా ఆర్టీసీ బస్సులనే ఆశ్రయిస్తున్నారు. సామాన్యులు, పేదలు ఎక్కువగా కిక్కిరిసిన బస్సుల్లోను, రైళ్లలోను ప్రయాణం చేసేటప్పుడు నరకమే కనిపిస్తుంటుంది. రోడ్లపై ఆటోలు, ఇతర స్టేజి క్యారియర్లు, ఎండలో బైక్‌లపై ప్రయాణాలు చేసేవారు ఎండ బారిన పడకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి. పగటి పూట ఎర్రటి ఎండలో తప్పనిసరిగా

**ప్రయాణాలు చేయాల్సివస్తే..**

ఏడాదిలోపు వయసున్న పిల్లలు, వృద్ధుల విషయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి. వడదెబ్బకు గురైనప్పుడు.. వడదెబ్బకు గురైనవారిని తక్షణమే సమీపలో ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లి తక్షణ వైద్యసేవలందించాలి. వడగాల్పులు వీచేటప్పుడు ఎక్కువగా మంచినీళ్లు తాగడం చాలా అవసరం. వేసవిలో శరీరాన్ని అతిగా కష్టపెట్టే వ్యాయామాలు చేయకూడదు. అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు నీడలోకి లేదా చల్లని ప్రదే శాలకు వెళ్లి విశ్రాంతి తీసుకోవాలి. వేసవిలో తేలికైన, లేదరంగు దుస్తులు ధరించాలి. సాధ్యమైనంత వరకు వేసవి తాపం నుంచి ఉపశమనం పొందే చర్యలతో అనారోగ్య సమస్యల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరిశుభ్రమైన ఆహారం, నీరు తీసుకోవడం వల్ల చాలా వ్యాధులు దూరమవు తాయని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఆహారం విషయంలో.. వేసవిలో ఆహారం విషయంలోనూ తగిన మార్పులు చేసుకుని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా శరీరంలో నీటి సమతుల్యతను కాపాడుకునేందుకు వేసవిలో ఎక్కువగా నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలనే తీసుకోవాలి. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు ఆయిల్ ఫుడ్ తినడం మంచిది కాదు. తేలికపాటి ఆహారం తిని మజ్జిగ, పళ్లరసాలు, కొబ్బరినీళ్లు వంటివి తరచూ తాగుతుండాలి. పెరుగు, మజ్జిగ శరీరానికి చల్లదనాన్ని ఇవ్వడంతో పాటు మంచి పౌష్టికాహారంగా పనిచేస్తుందని ఆహార నిపుణులు సూచిస్తున్నారు.

# అమరావతి పై కేంద్రం కొత్త మెలిక..! ఇక రాష్ట్రం పైనే భారం..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అమరావతి కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అమరావతి పనుల రీ లాంఛ్ ను అట్టహాసంగా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇప్పటికే టెండర్లు పూర్తి కావటంతో ఇక నిర్మాణాల పైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. మూడేళ్ల కాలంలో నిర్మాణాలు పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. కేంద్రం సైతం ఇప్పటి వరకు అమరావతి కోసం సహకారం అందిస్తూ వస్తోంది. కాగా, ఇప్పుడు తాజాగా కేంద్రం మెలిక తో అమరావతి విషయంలో ఏపీ ప్రభుత్వం పైన భారం పడనుంది.



**అమరావతి ఓఆర్‌ఆర్**

2024లో ఎన్నికల్లో గెలుపు తరువాత కేంద్రం ఏపీ రాజధాని అమరావతికి సహకారం అందిస్తోంది. అమరావతి పనులను ప్రధాని మోదీ ప్రారంభించారు. కాగా, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ విషయంలో కేంద్రం నుంచి ఏపీ ప్రభుత్వానికి హామీ లభించింది. 70 మీటర్ల వెడల్పుతో 189.4 కిలో మీటర్ల మేర 6 వరుసలతో అమరావతి ఓఆర్‌ఆర్ నిర్మాణానికి కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ గత ఏడాది డిసెంబరు 20వ తేదీన ఆమోదం తెలిపింది. భవిష్యత్‌లో అమరావతిలో జనాభా పెరిగితే ఓఆర్‌ఆర్‌ను విస్తరిం ల్సి ఉంటుంది. దీంతో ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడే 150 మీటర్ల వెడల్పుతో భూసేకరణ చేయాలని ఆంధ్రప్రదేశ్?ప్రభుత్వం మార్చి 1వ తేదీన కేంద్రానికి లేఖ రాసింది. దీంతో 140 మీటర్ల వెడల్పుతో భూసేకరణకు కేంద్ర ప్రభుత్వం సమ్మతించింది.

**కొత్త మెలిక ఇలా**

కాగా, తొలుత ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదించినట్లు 70 మీటర్ల వెడల్పు కాకుండా, అదనంగా మరో 70 కలిపి మొత్తంగా 140 మీటర్ల భూసేకరణ చేయాలంటే అందుకయ్యే ఖర్చులో కొంత భరించాలని కేంద్ర ప్రభుత్వం కోరింది. దీంతో వెయ్యి కోట్ల రూపాయలను వెచ్చించేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించారు. ఈ నిర్ణయంతో 140 మీటర్ల వెడల్పుతో అమరావతి ఓఆర్‌ఆర్‌కు భూసేకరణ జరగనుంది. అమరావతి ఓఆర్‌ఆర్ నిర్మాణం నేపథ్యంలో విజయవాడ తూర్పు బైపాస్ ప్రతిపాదనను ఇప్పటికే పక్కనపెట్టారు. అమరావతి ఓఆర్‌ఆర్ ప్రాజెక్టు ఎలైన్ ట్‌కు మొదట ఆమోదం తెలిపినప్పుడు, మొత్తంగా 16,310 కోట్ల రూపాయల వ్యయమవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందులో 1,702 హెక్టార్లను సేకరించేందుకు 2,665 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని భావించారు.


**ఏపీ ప్రభుత్వం పై భారం**

ఇక.. ప్రస్తుతం 140 మీటర్ల వెడల్పుతో అమరావతి ఓఆర్.ఆర్. నిర్మాణం చేపడితే సుమారు 3,400 హెక్టార్లు అవసరమవుతుంది. అదే విధంగా దీనికి వ్యయం కూడా 5,200 కోట్ల రూపాయల వరకు పెరుగుతుంది. దీనిలో 1000 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుం . ఇది రాష్ట్ర ప్రభుత్వానికి భారమైనా, అమరావతి ఓఆర్‌ఆర్ భవిష్యత్ దృష్ట్యా భరించేందుకు సిద్ధం అయినట్లు సమాచారం. రాజధాని అమరావతి ప్రాంతాన్ని ఓఆర్‌ఆర్‌తో అనుసంధానించేందుకు రెండు చోట్ల లింక్ రోడ్లు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

## ఇంటికి నడిచి వచ్చిన ఆర్థిక అభయం

- సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.5.50 లక్షల చెక్కు మంజూరు
- స్వయంగా ఇంటికి వెళ్లి అందించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో కుంగిపోయిన ఆ ఇంటికి ఎమ్మెల్యే నసీర్ రూపంలో అభయం నడిచి వచ్చింది. ఆ ఇంటి దీపానికి అనుకోని అనారోగ్యం చుట్టుముట్టి కష్టాల్లో నెట్టేస్తే సీఎం రిలీఫ్ ఫండ్ వెన్నుదన్నుగా నిలిచింది. గుంటూరులోని వసంత రాయపురానికి చెందిన రాయవరపు లక్ష్మి కొద్ది నెలల క్రితం కిడ్నీ సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంది. ఈ క్రమంలో ఆస్పత్రి ఖర్చులకుగాను సుమారు 12 లక్షల రూపాయలు అవ్వడంతో అప్పులు చేసి వైద్యం తీసుకున్నారు. ఆమె భర్త తాపీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. ఈ క్రమంలో అప్పులు ఎలా తీర్చాలో తెలియక సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఎమ్మెల్యే నసీర్ ను సంప్రదించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నసీర్ ఆ కుటుంబం పరిస్థితి తెలుసుకొని సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేయించి మంజూరయ్యేలా చూశారు. ఆదివారం రాయపాటి లక్ష్మి ఇంటికి ఎమ్మెల్యే నసీర్ స్వయంగా వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించారు. చికిత్స తీసుకున్న రాయపాటి లక్ష్మి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని, ఏ కష్టం వచ్చినా తాము అండగా నిలుస్తామని ఆ కుటుంబానికి అభయమిచ్చారు. కార్యక్రమంలో మహంకాళి నరసింహారావు, బాబురావు, నాయుడు మధు ఏల్చూరి కిరణ్, పఠాన్ మాందా తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమృత్ 2.0 డిపిఆర్‌పై స్టేక్ హోల్డర్ల సమావేశం



**గుంటూరు, నగర పాలక సంస్థ మేజర్ న్యూస్ :** ఈ నెల 12వ తేది సోమవారం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అమృత్ 2.0లో భాగంగా సమగ్ర త్రాగునీటి పథకం అమలుకు రూపొందించిన డిపిఆర్ పై సలహాలు, సూచనలు కోసం నగరంలోని స్టేక్ హెూల్డర్స్, సీనియర్ సిటిజన్స్, ప్రజా ప్రతినిధులకు సమావేశం జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అన్ని ప్రాంతాల ప్రజలకు సమగ్రంగా త్రాగునీటిని అందించేందుకు అమృత్ 2.0 అమలు కోసం సిద్దం చేసిన డిపిఆర్ పై చర్చించేందుకు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో నగర మేయర్, ఎంఎల్‌ఏలు, కార్పొరేటర్లు, సీనియర్ సిటిజన్స్, స్టేక్ హెూల్డర్స్ పాల్గొంటారని తెలిపారు.

## చినలింగాయిపాలెంలో రేపు పోలేరమ్మ తిరునాళ్ల





**గుంటూరు, మేజర్ న్యూస్ :** కాకుమాను మండల పరిధిలోని చినలింగా యపాలెం గ్రామంలోని పోలేరమ్మ తల్లి తిరునాళ్ళ మహెూత్సవం మంగళ వారం ఘనంగా నిర్వహించేందుకు స్థానికులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జలాభిషేకం, ఆలం కరణ, ఫోఘల్లు, భజనలు, తీర్థ ప్రసాదాలు వినియోగం జరుగుతాయని నిర్వాహకులు ఆదివారం తెలిపారు.. అమ్మవారి పూజ కార్యక్రమాలకు పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని చెబుతున్నారు. ఆలయం నిర్వాహకులు ఇందుకు తగినట్లు ఘనంగా ఏర్పాట్లు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి విశేష పూజలు చేసే విధంగా గ్రామస్తులు ఏర్పాటు చేశారు. ఆలయం వద్దకు తరలివచ్చే భక్తుల కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసామని నిర్వాహకులు చెప్పారు.

## 72,519 మంది రైస్ కార్డ్ సేవలు వినియోగించుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)

సభ్యుల వివరాలు కూడా ఉంటాయన్నారు.. అదేవిధంగా సింగిల్ గా ఉన్న వారికి కూడా రేషన్ కార్డు పొందవచ్చు అన్నారు..50 సంవత్సరములు పైబడి పెళ్లి కాని వారు... భార్యాభర్తల్లో ఒకరు విడిపోయిన వారి, ఒంటరి వారు, అనాధాశ్రమంలో నివసించే వృద్ధులు కూడా నూతన రైస్ కార్డు నమోదు చేసుకోవచ్చన్నారు. మొట్టమొదటిసారిగా లింగమార్పిడి జరిగిన వారికి ఈ సేవలు అందింపబడతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పెన్షన్ అందుకుంటున్న కళాకారులకు మరియు కొండ ప్రాంతాల్లో నివసించే చెంచులు యానాదులు వంటి 12 కులాలకు చెందిన (పి పి టి వై) వారికి ప్రత్యేకంగా ఏ ఏ వై కార్డులను అందించబడుతుంది అన్నారు... దీని ద్వారా వారికి 35 కిలోల బియ్యం అందజేస్తామని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు.

## నేడు నియోజకవర్గస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి,కలెక్టర్ అరుణ్ బాబు రాక**



**మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్:**

ప్రతి సోమవారం అన్నీ మండలాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నేడు మాచర్ల లో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు హాజరవనున్నారు.ఈ సందర్భంగా మాచర్ల తహసిల్దార్ బి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సోమవారం రోజున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నియోజక వర్గస్థాయిలో జరుగుతుందని, ఈ కార్యక్రమం మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ లో గల వివిఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్నామని,ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచు కోవాలనిఅన్నారు.

# ఘనంగా మదర్స్ డే వేడుకలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

నగరంలోని బైపాస్ రోడ్ ఎన్ఎస్ఆర్ విల్లాస్ లో నూత నంగా ప్రారంభమైన బీవీయన్ ఇన్ ఫ్రా అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో ఆదివారం మదర్స్ డే వేడుకలు నిర్వహిం చారు. కార్యాల యం ప్రారంభానికి హాజరైన సీఐ వినోద్ కుమార్ అనంతరం జరిగిన మదర్స్ డే వేడుకలలో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను అర్బన్ సీఐ వినోద్ కుమార్ తల్లులచే కట్ చేయించి అనంతరం మాట్లాడారు. బిడ్డను గర్భంలో నవమాసాలు మోసి కష్టాలు, బాధలకు ఓర్చుకోని పురిటి సమయంలో చావుకి ఎదురు పోరాడి బిడ్డలకు జన్మనిచ్చిన తల్లులకు శుభాభినందనలు అన్నారు. ప్రతి తల్లి తమ బిడ్డలను దేశం గర్వించే, సమాజానికి ఉపయోగపడే బిడ్డలను తయారు చేయడానికి కృషి చేస్తుందన్నారు. తల్లులు పిల్లలను ఉన్నతమైన వ్యక్తిత్వంతో పెంచి దేశానికి మంచి పౌరులను అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెంబర్ వన్ న్యూస్ ఛానల్ చైర్మన్ మంచాల సాయి సుధాకర్ నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుంకర రఘుపతిరావు, బీవీయన్ ఇన్ ఫ్రా అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ అండ్ సీఎండీ ఇంటూరి శివశంకర్, వివిధ రంగాల ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.అరవింద బాబు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**

నరసరావుపేట పట్టణంలో పాతూరు శివాలయం నందు రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. కొబ్బరికాయ కొట్టి రథాన్ని భక్తులతో కలిసి లాగారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పట్టణ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



# ఇంటింటికీ కృష్ణా జలాలను అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## -ఏపీ పద్మశాలీ కార్పోరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

మంగళగిరి నియోజకవర్గంలో ఇంటింటికీ కృష్ణా జలాలను అందించ డమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పద్మశాలీ కార్పోరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య అన్నారు. మంగళగిరి -తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి పెనుమాక టిడ్కో గృహాలకు తాగునీటి సరఫరా నిమిత్తం ఆదివారం తాడేపల్లి చైతన్య తపోవన్ సమీపంలోని గుంటూరు ఛానల్ వద్ద తాగునీటి పైప్ లైన్ పనులకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏపీ పద్మశాలీ కార్పోరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల మంగళగిరి నియోజకవర్గ పరిధి పెనుమాక టిడ్కో గృహాలను సందర్శించిన సందర్భంలో ఇంటింటికీ కృష్ణా జలాలను సరఫరా చేస్తామని హామీ ఇచ్చారని, ఈ నేపథ్యంలో పైపులైన్ నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించడం జరిగిందన్నారు. భారతదేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించేందుకు శాయ శక్తుల కృషి చేస్తుందన్నారు. టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ అమృత్ పథకం -2 క్రింద రూ.5కోట్ల నిధులతో 8.7 కిలో మీటర్ల పైపులైన్ పనులు చేపట్టి పెనుమాక టిడ్కో గృహాలకు కృష్ణానది నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని అన్నారు. భారతదేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్న మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డ్ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ పై విజయం సాధించాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు



**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :**

దేశ సరిహద్దుల్లో పాకిస్తాన్ చేస్తున్న దురాగతాలను మన భారత జవాన్లు గట్టిగా ఎదుర్కొని విజయం సాధించాలని గుంటూరు తూర్పు 9వ, మండల అధ్యక్షుడు తంగా లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఆదివారం శ్రీనగర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ పై యుద్ధం చేస్తున్న మన దేశ జవాన్లకు ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, జిల్లా కార్యదర్శి కుమార్ గౌడ్, స్థానికులు క్రాంతి కుమార్, చంటి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చయ తాంబూలాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**

పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం నరసరావుపేట మండలం ఎల్లమంద గ్రామానికి చెందిన చల్లా వెంకటేశ్వర్లు అన్నయ్య చల్లా సుబ్బారావు కుమార్తె నిశ్చయ తాంబూలల కార్యక్రమం లో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వాదించిన నరసరావుపేట మాజీ శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో ఆయన వెంట నరసరావుపేట జడ్పీటీసీ పదముత్తం చిట్టిబాబు, రొంపిచర్ల మాజీ మార్కెట్ చైర్మన్ పచ్చవ రవీంద్ర బాబు, యాంపాటి వెంకటప్ప రెడ్డి, బీరం భాస్కర్ రెడ్డి, పదాల హానిమి రెడ్డి గ్రామ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాసరావుకు మాతృవియోగం



**పెదకాకాని,మేజర్ న్యూస్ :-**

భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి పెదకాకాని మండల అధ్యక్షులు వల్లిబోయిన శ్రీనివాసరావు (బొట్టు శ్రీను) వల్లిబోయిన లక్ష్మీ నరసమ్మ శనివారం సాయంత్రం మృతి చెందారు. ఆదివారం భౌతిక కాయానికి గుంటూరు జిల్లా సిపిఐ కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు, కార్యక్రమంలో పొన్నూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ ( బుజ్జి),గుంటూరు జిల్లా ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు ఆకిటి అరుణకుమార్,మేడా హనుమంతరావు,పెదకాకాని సిపిఐ కార్యదర్శి పాటిబండ్ల దేవిద్రాజు, రామిశెట్టి శ్రీనివాసరావు,భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి ఒగ్గు కోటేశ్వరరావు, పెయింట్ మేస్త్రి రఫీ, కట్టేబోయిన శ్రీనివాసరావు,షేక్ షకీల్, కొంగల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంధాలయంలో సమ్మర్ క్యాంప్



పెదకాకాని,మేజర్ న్యూస్ :- పెదకాకాని శాఖా గ్రంధాలయంలో గ్రంథాలయాధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం సమ్మర్ కోచింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తక ప్రదర్శన, సమీక్ష, విద్యార్థులచే కథలు చదివి వినిపించి వారిచే చెప్పించడం నేర్పించారు. అనంతరం యోగ చేయటం, పెయింటింగ్ వేయడం నేర్పించారు. ఈ కార్యక్రమంలో వేరే మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన నాయకులు తిరుమలశెట్టి కొండలరావు**

**మంగళగిరి, మేజర్ న్యూస్:**



నగరంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర సుబ్రహ్మణ్య సహిత శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్ల దేవాలయ విగ్రహ ప్రతిష్టా శిఖర ప్రతిష్టా మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతక ముందు ఉదయం ఐదు గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి రాగి యంత్రాలకు బీజాక్షర మంత్రజపం, ప్రాయశ్చిత్త హోమపూజలు నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు విగ్రహాలకు పంచామృత ఫలరస అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 8:22లకు శ్రీ విఘ్నేశ్వర సుబ్రహ్మణ్య సహిత శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్ల దివ్య ప్రతిష్టా, ప్రాణ ప్రతిష్టాపన పంచలోహ ఉత్సవ విగ్రహాలు దేవాలయంలో స్థాపించారు.అనంతరం ఉదయం తొమ్మిది గంటలకు ప్రతిష్టా ప్రదేశంలో నవరత్న న్యాసము, పంచలోహ పాదరస స్థాపన, యంత్ర ప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం మహా పూర్ణాహుతి హోమం, శ్రీ సీతారామ కళ్యాణ ఉత్సవం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గోల్డెన్ డెవలపర్స్ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**



అమరావతితోపాటు గుంటూరు నగర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యంగా, భవన నిర్మాణాలకు సింగిల్ విండో విధానంలో అనుమతులు ప్రభుత్వం అందిస్తున్నట్లు గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అన్నారు. పాత గుంటూరులోని సుద్దపల్లిడొంక రోడ్డులో ఆదివారం ఏర్పాటు చేసిన గోల్డెన్ డెవలపర్స్ వారి శ్రీనగర్ బ్రోచర్‌ను చైర్మన్ జాగర్ల మూడి శ్రీనివాసరావు యాజమాన్యంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్వాకంతో రియల్ ఎస్టేట్, భవన నిర్మాణ రంగాలు కుదేలై వేల మంది రోడ్డునపడ్డారని తెలి పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రియల్ రంగానికి జీవం వచ్చిందన్నారు. గోల్డెన్ డెవలపర్స్ వెంచర్ లో మధ్యతరగతి వారికి అందుబాటులో ప్లాట్లు ఉన్నాయని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గోల్డెన్ డెవలపర్స్ చైర్మన్ జాగర్లమూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వెంచర్ ను గుంటూరు నగర ప్రజలకు అందుబాటులో తీసుకురావడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి కలను సాకారం చేసుకోవాలని ఉద్దేశంతో ఈ వెంచర్ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ యిర్రి సాయి, మస్తాన్ వలి, కోటా పిచ్చిరెడ్డి, తాడిపోయిన శ్రీనివాసరావు, మోదుగుల శ్రీనివాసరావు, శీలం మోహన్, తోట మణికంఠ, ఎస్ ఏసు, శివ, సుబ్బారావు, చిరకాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పేరూరుపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులుగా బొప్పూడి శ్రీనివాస్

**బొల్లాపల్లి మేజర్ న్యూస్:**

పార్టీకి వీర విధేయుడుగా ఉంటూ అందరి ఆశీస్సులతో బొప్పూడి శ్రీనివాస్ నియామకం ఒక గొప్ప శుభసూచకం గతంలో మండల విద్యార్థి విభాగ అధ్యక్షుడిగా మండల తెలుగు యువత అధ్యక్షులు చేసిన అనుభవం ఈ నియామకానికి కలిసి వచ్చినది అలాగే గ్రామంలోని నాయకులు అందరి ఆశీస్సులు బొప్పూడి మీద మెండుగా ఉన్నాయి ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి పేమ్మసాని నాగేశ్వరరావు అర్ధలపూడి శ్రీనివాసరావు గ్రామ సీనియర్ నాయకులు కాసరగడ్డ గోవిందరాజులు కాట్ల సుబ్బయ్య కాట్ల వెంకటేశ్వర్లు కాసరగడ్డ లింగయ్య,అన్నపు రెడ్డి శ్రీనివాసరెడ్డి కాసరగడ్డ హనుమంతురావు రావూరి నరసింహారావు, గుర్రం నరసింహారావు గరికపాటి శరత్ బాబు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు గ్రామ యువత అందరు పాల్గొని బొప్పూడి నియామకానికి కృషి చేశారు.





## లక్ష్మి నృసింహుడి సేవలో బ్రహ్మన్న..

**కారంపూడి మేజర్ న్యూస్:** కారం పూడి మండలం లోని పేట సన్నెగండ్ల గ్రామంలో కొలువుదీరిన సింగరుట్ల శ్రీలక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం కన్నుల పండవగా సాగింది. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, ఉత్సవ మూర్తులను దర్శించుకున్నారు. పట్టు వస్త్రాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటిని వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పరమ పవిత్ర త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక గుంటూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దుగ్గిరాల మండల పరిధిలోని.ఈమని గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామస్తులకు 101 త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల గురించి వివరించారు. పౌర్ణమి అనునది పూర్ణ దైవ జ్ఞానమునకు గుర్తు. అనీ అజ్ఞానమునకు గుర్తుగా ఉన్నదని, అజ్ఞానం నుండి వెలుగు వైపు దైవ జ్ఞానం వైపు ప్రయాణించానే సంకల్పంతో అమావాస్యలోని అజ్ఞానమును వదిలి, జ్ఞానము వైపు ప్రయాణించాలని వివరించారు. అమావాస్యకు పౌర్ణమికి మధ్యలో అష్టమ తిథి రోజున శ్రీకృష్ణుడు జన్మించి జ్ఞాన అజ్ఞానములకు మధ్యలో వారధిలా కనిపిస్తున్నాడని ,పూర్తిగా శ్రీకృష్ణుడిని విశ్వసిస్తే పౌర్ణమి వైపు నడిచి. జ్ఞానము తెలుసుకొని మోక్షం లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక గుంటూరు కమిటీ అధ్యక్షుడు రౌతు శ్రీనివాసరావు, టీవీ కృష్ణారావు, ఆర్ రామకృష్ణ, బి.శివలింగం నాయక, టి.బ్రహ్మం, పట్టాభి శ్రీను, బి .రామోజీ నాయక్, సుబ్బా రావు, విజయ, హరిబాబు, ఎస్కే దిల్షు, ఏ .అన్నపూర్ణ ,ఏ. సాత్విక తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్లో, బస్ స్టేషన్లో డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం పిడుగురాళ్ల పట్టణం లోని ప్రధాన కోడలి ప్రాంతాలతో పాటు రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లో డాగ్ స్క్వార్డ్ బృందాలు వెళ్లి అణువణువు పరిశీలించడం జరిగింది. ఇండియా పాకిస్తాన్ మధ్య కాశ్మీర్ ప్రాంతంలో ఉద్రిక్తల నేపథ్యంలో యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో ప్రజలు ప్రయాణికుల భద్రత కోసం రైల్వే పోలీసులు, పోలీసులు పైఅధికారుల ఆదేశాలతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. వస్తువులను, బ్యాగులను పూర్తిస్థాయిలో తనిఖీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ పదార్థాలు గానీ, మారణాయుధాలు కానీ తనిఖీలలో బయటపడ లేదు. వేసవి సెలవుల రద్దీతో రైల్వే స్టేషన్, బస్టాండ్ రద్దీతో హడావిడిగా ఉంది. ఇదే సమయంలో పోలీసులు తనిఖీ నిర్వహించడంతో ప్రయాణికులు ఆందోళనకు గురైయ్యారు.



పిడుగురాళ్ళ రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ ఆవరణ మొత్తాన్ని తనిఖీ చేసిన డాగ్స్ చివరికి నిషేధిత మత్తు పదార్థాలు లేవని గుర్తించాయి. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ శివ నాగరాజు, పోలీసులు, డాగ్స్ తోపాటు డాగ్ ట్రైనర్లు పాల్గొన్నారు. ఎస్ఐ శివ నాగరాజు మాట్లాడుతూ.. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఎలాంటి సంఘటనలు జరగకుండా, రైల్వే ఆస్తులకు నష్టం వాటిల్లకుండా, బస్ స్టేషన్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు.

## పెరిగిన వేసవి ఉష్ణోగ్రతలతో ఆందోళన చెందుతున్న మండల ప్రజలు

దుగ్గిరాల, మేజర్ న్యూస్. గత రెండు రోజుల నుండి వేసవి ఉష్ణోగ్రతలు పెరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.వే సవి ఉష్ణోగ్రత తీవ్రతల వల్ల వడదెబ్బకు గురి అయ్యే అవకాశం. మేరకు ప్రజలు తగు జాగ్రత్తలును పాటించవలసిన ఆవశ్యకత ఉందంటున్నారు. పెరిగిన వేసవి తీవ్రతల నేపథ్యంలో రోడ్లు నిర్మానుషంగా కనిపిస్తున్నాయి. ప్రజలు బయటకు వచ్చేందుకు జం. కుతున్నారు. పెరిగిన వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయాన్నే తమ పనులను ముగించుకొని త్వరగా ఇళ్లకు చేరుకుంటున్నారు. గ్రామాల్లో వేసవి దప్పికను తీర్చేందుకు పలుచోట్ల చల్లని మజ్జిగ కేంద్రాలు చల్లని నీటిని అందిస్తూ ప్రజల దాహార్తిని తీర్చుతున్నప్పటికీ, పెరిగిన వేసవి తీవ్రతకి ప్రజలు పలు అసౌకర్యాలకు గురవుతున్నారు. వడదెబ్బకు ప్రజలు గురికాకుండా అధికంగా నీరు ,కొబ్బరి బొండాలు, ఉప్పు కలిపిన మజ్జిగ ,పండ్ల రసాలు, ఓ ఆర్ ఎస్ వంటి లవణాలతో కూడిన ద్ర.వ పదార్థాలను అధికంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. వేసవి తీవ్రతకి మండల గ్రామాల్లో పలుచోట్ల వాంతులు విరోచనాలతో ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో, వడదెబ్బ తీవ్రత నుబట్టి సమీపంలో ఉన్న హెల్త్ సెంటర్లకు వెళ్లాలని. సూచిస్తున్నారు . మద్యం సేవించరాదని, వేసవి తీవ్రతకు ప్రయాణించే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందంటున్నారు .వడదెబ్బలకి గురికాకుండా ప్రజలు కాటన్ దుస్తులను ,గొడుగులను ధరించాలని , అధికంగా జంక్ ఫుడ్ , కూల్ డ్రింక్స్ లకు దూరంగా ఉండవలసిన ఆవశ్యకత ఉందని సీనియర్ వైద్యులు తెలియజేస్తున్నారు. వడదెబ్బకి గురైతే దగ్గర్లో ఉన్న ప్రాథమిక సెంటర్లో వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని మండలంలోని సీనియర్ వైద్యులు తెలియపరుస్తున్నారు. ఏది ఏమైనా పెరిగే ఎండ తీవ్రతను బట్టి ప్రజలు స్వచ్ఛందంగా, ఎవరికి వారు తగదు జాగ్రత్తలను తీసుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందంటున్నారు.

# మార్పులకనుగుణంగా ఆక్వా శుద్ధజలం

## -ఆర్ ఆర్ బేవరేజెస్ కంపెనీ నీ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు

**మంగళగిరి,మేజర్ న్యూస్:**

మానవ జీవన శైలిలో అనేక మార్పులు చోటు చేసుకుంటూ వచ్చాయని అందులో శుద్ధ జలం ప్రాముఖ్యత రోజుకు పెరుగుతూ ఉందని దానికి అనుగుణంగా మంగళగిరి మండలం ఎర్రబాలెం లో ఆక్వా వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో పారిశ్రామిక వాడ నందు ఆర్ ఆర్ బేవరేజెస్ ఆధ్వర్యంలో నూతనంగా ఫుల్లీ ఆటోమేటిక్ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని ప్రాంతం ఇటువంటి వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకోవడం మంచి పరిణామం ఉన్నారు. మానవుని జీవన పరిణామ క్రమంలో అనేక మార్పులు చేసుకుంటూ వచ్చాయని నేడు శుద్ధజల ప్రాముఖ్యత ఎంతో పెరిగిందని చెప్పారు. దానికి అనుగుణంగా ఆర్ఆర్ బేవరేజెస్ సంస్థ ఆక్వా వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా సంస్థ పార్ట్నర్స్ ఎల్ రాధిక, భీమిరెడ్డి రవీంద్ర లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, సిపిఎం కేంద్ర



కమిటీ సభ్యురాలు డి. రమాదేవి, టిడిపి నాయకులు, మాజీ జెడ్పీటీసీ ఆకుల జయసత్య, ఉమా మహేశ్వర రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నేతాజీ, సిపిఎం నాయకులు పాశం రామారావు, ఈమని అప్పారావు, డి. వెంకట రెడ్డి, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం ఏ . షిష్టి, సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి, ప్రముఖ పారిశ్రామికవేత్త పి.నరసింహారావు, ప్రముఖ ఆడిటర్ నరసింహ, టీడీపీ, జనసేన, సిపిఎం నాయకులు, పారిశ్రామికవేత్త ఎస్. రామరాజు పాల్గొన్నారు.

# నేలవాలిన భారీ వృక్షం

**తాడేపల్లి, మేజర్ న్యూస్:** ఎటువంటి గాలి దుమారాలు లేవు.. భారీ వర్షాలు లేవు... తాడేపల్లి లో ఆదివారం 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సాయంత్రం ఐదు గంటల సమయంలో మెయిన్ రోడ్డు కృష్ణుని గుడి వద్ద గల సచివాలయం రోడ్డు ఎదురుగా ఉన్న ఓ భారీ వృక్షం నేల కూలింది. ఆ సమయంలో రోడ్డుపై ట్రాఫిక్ లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగి ఉండేదని స్థానికులు భావిస్తున్నారు. భారీ వృక్షం నేలవాలడానికి కారణం దానికి నీరు అందకపోవడమేనని స్థానికులు చెబుతున్నారు. పెద్ద చెట్టు నేల వాలడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఎంటీఎంసీ అధికారులు పడిపోయిన చెట్టును తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



# రోటరీ కృత్రిమ చేతుల పంపిణీ



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : రోటరీ క్లబ్ పిడుగురాళ్ల లైమ్ సిటీ ఆధ్వర్యంలో ప్రమాదవశాత్తు చేతులు కోల్పోవడం లేక యాక్సిడెంట్ వలన చేతులు లేని దివ్యాంగులకు ఈరోజు ఉచిత కృత్రిమ చేతులను రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఫౌండేషన్ (అమెరికా) వారి సహకారంతో గ్లోబల్ అంబాసిడర్ కెవి మోహన్ ఆధ్వర్యంలో కృత్రిమ చేతులను45 అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐదుగురికి రెండు చేతులను, మిగిలిన వారికి ఒక చేయిని అందజేయడం జరిగినదని రోటరీ క్లబ్ అధ్యక్షులు గుండా అశోక్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేతులను బిగించుటకు జైపూర్, రాజస్థాన్ నుండి వీరేంద్ర సింగ్ రాజపురోహిత్, బెంగళూరు నుండి సుకన్య, బెంగళూరు నుంచి టెక్నీషియన్లు మల్లేష్ , వెంకటేష్ నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మంగళగిరి రోటరీ క్లబ్ నుండి అనిల్ చక్రవర్తి , గాజుల శ్రీనివాస్,అందే మురళి, పిడుగురాళ్ల రోటరీ క్లబ్ సభ్యులు డాక్టర్ పంగులూరు విష్ణు బాబు సెక్రటరీ నీరుమల్ల రాజేష్, కోశాధికారి డాక్టర్ కృష్ణ కాంత్, ప్రోగ్రాం కన్వీనర్లుగా కోట రమేష్, గర్రెసుబ్రహ్మణ్యం సభ్యులు జూజ్జురు మురళి,పసుమర్తి రమేష్ పాల్గొనడం జరిగింది.

## మాచవరంలో స్త్రీల ఆదివారం



**మాచవరం, మేజర్ న్యూస్**

ఏసుక్రీస్తు పునర్ధానం తరువాత మొదటగా చూసింది స్త్రీలు అని సువార్తను స్త్రీలు తెలియజేశారని క్రీస్తు లూథరన్ చర్చిసంఘ కాపరి పాస్టర్ రెవరెండ్ వై ప్రభాక రావు అన్నారు. మాచవరం మేజర్ గ్రామపంచా యతీలోని క్రీస్తు లూథరన్ దేవాలయం ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేకంగా స్త్రీల ఆదివారంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దైవ సందేశాన్ని పాస్టర్మ్ సోనియా అందిం చారు. స్త్రీలే స్త్రీల ఆదివారాన్నికార్యక్రమాన్ని నిర్వహించారు. చర్చిలో కేక్ కట్ చేసి, ఫలహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్త్రీల సమాజం, సంఘ పెద్దలు సండే స్కూల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్

**ఈపూరు మేజర్ న్యూస్**




ఈపూర్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలో బొల్లాపల్లి మండలం లో నాటు సారాయి ప్రభావిత గ్రామాలైన బ్రిడ్జ్ తండా, బోడిపాలెం తండా, ఇనమెడ తండా మరియు గండిగనుమలలలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా గ్రామ కమిటీ లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయడం, ప్రోహిబిషన్ ఎక్సైజు డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం, అవగాహనా కార్యక్రమాలు జరపడం, పాత కేసులలో వున్న వారిని గుర్తించి తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేయడం మొదలగు కార్యక్రమాలు పూర్తి చేసి ప్రస్తుతం పైన పేర్కొన్న గ్రామాల్లో నాటు సారాయి తయారీ కానీ, నాటు సారాయి రవాణా కానీ అమ్మకం కానీ లేవని నిర్ధారించుకొని సదరు గ్రామాలను “నాటు సారాయి రహిత” గ్రామాలుగా ప్రకటించుటకు సన్నాహాలు పూర్తిచేయుటకు ముందుగా, ఎవరైనా పైన పేర్కొన్న గ్రామాలలో నాటు సారాయి సంబంధం వున్న నేరములు గురించి ఎలాంటి సమాచారం వున్నా ఆడాప్షన్ ఆఫీసర్స్ కానీ, ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ లో కానీ సంప్రదించి వివరాలు తెలుపవలసినదిగా ఈ పత్రికా ప్రకటన ద్వారా కోరడమైనది. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడును అని ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి1120 మంది హాజరు



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :**

మదర్స్ డే సందర్భంగా ఆదివారం దాచేపల్లి ప్రభుత్వ కళాశాలలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 1120 మంది హాజరయ్యారు.ఇందులో 750 మందికి కంటి ఆపరేషన్ అవసరమని వైద్యులు నిర్ధారించారు. వీరిని బస్సులు ద్వారా తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైవిడి ప్రసాద్ కి రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో ది మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు నాగెండ్ల సుమతీ రత్నం మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు మరింత చేరువ కావాలని మనస్ఫూర్తిగ ఆకాంక్షించారు. వారికి పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడూ. తమ వైపు నుంచి ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ కంటి వైద్య సిబ్బంది, అధ్యక్షురాలు నాగెండ్ల సుమతి రత్నం తదితరులు పాల్గొన్నారు

# సమ్మర్ ఓరియంటేషన్ క్యాంపు నిర్వహణ

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

ఆదివారం గుంటూరు.ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ డిపార్ట్మెంట్. సూపర్వైజర్ షేక్ అబ్దుల్ రెహమాన్. పాల్గొన్నారు. పిల్లలకు టిష్యూస్ గురించి చెప్పారు అందులో ముఖ్యంగా ప్లాంట్ ఇష్యూస్ , యానిమల్ టిష్యూస్ గురించి చాలా విపులంగా వివరించారు.. అనంతరం పిల్లలకు మానసిక ఉల్లాసం కలిగించే సామాజిక చైతన్య కథలు చెప్పారు.. కార్యక్రమంలో షేక్ ఖయ్యూం అసిస్టెంట్ లైబ్రేరియన్ గ్రేడ్ వన్ గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# విలువైన స్థలం... వినియోగంలోకి తెస్తే ప్రజలకు మేలు

## - ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకోవాలని పౌర సంక్షేమ సంఘం డిమాండ్



తాడేపల్లి, మేజర్ న్యూస్:

తాడేపల్లి భరతమాత విగ్రహం దగ్గర నుండి కుంచనపల్లి ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం వరకు సుమారు రెండు కిలోమీటర్లు దూరం గల బకింగ్ హెహమ్ కాలువ వెంబడి విలువైన స్థలం ఉంది. ఈ స్థలంలో ప్రస్తుతం పట్టణంలో వివిధ ప్రాంతాల నుండి సేకరించ ంకొచ్చిన చెత్తతో పాటు కొంతమంది తమ ఇళ్లల్లోని వ్యర్థాలను కూడా తీసుకొచ్చి ఇక్కడ పడేస్తున్నారు. సాయంత్రం పూట, ఉదయం సీనియర్ సిటిజన్స్ వాకింగ్ ట్రాక్‌గా ఈ రోడ్డును వినియోగిస్తున్నారు. భరించరాని దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. కట్ట పొడవునా సుమారు 10 ఎకరాల స్థలం ఇక్కడ డంపింగ్ యార్డ్ లా తయారైంది. ఈ భూమిని వినియోగంలో తీసుకువస్తే రైతు మార్కెట్ ఇక్కడ పెట్టే అవకాశం ఉంటుంది. అలాగే పెద్ద ఎత్తున అపార్ట్మెంట్లు సంస్కృతి విస్తరిస్తున్న తాడేపల్లి బైపాస్ రోడ్డుకు ఈ ప్రాంతంలో రైతు మార్కెట్ పెడితే దగ్గరగా ఉండటంతో పాటు అందుబాటులో ఉంటుందనే అభిప్రాయం ఇటీవల పట్టణ పౌరుల సంక్షేమ సంఘం నాయకులు ఈ ప్రాంతంలో పర్యటించిన సందర్భంగా అభిప్రాయపడ్డారు. వేలాది మంది ఎక్కడెక్కడ నుండో వచ్చి ఇక్కడ అపార్ట్మెంట్లో ప్లాట్లు కొనుగోలు చేసి స్థిరపడుతున్నారు. వీరందరూ ఇప్పుడు కూరగాయలు కొనుగోలు చేయాలంటే సరైన రైతు బజార్ లేక విజయవాడ నగరానికి వెళ్లాలి వస్తుందని చెబుతున్నారు. పైన పేర్కొన్న ప్రదేశంలో వ్యర్థాలను తొలగించి కాలువ వైపు పెన్సింగ్ వేసి రైతు బజార్ ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యాలు కల్పించిన వారు అవుతారని, ఎం టి ఎం సి అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పెద్ద ఎత్తున ఖాళీ స్థలం ఉండటంతో రైతు బజార్‌తో పాటు మాంసం విక్రయాలు కూడా జరపటానికి వీలుగా ఇక్కడ కబేళా ఏర్పాటు చేయాలని కూడా స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం కబేళా లేకపోవడంతో ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం కాలువలో వ్యర్థాలు అన్నిటిని పడేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీనివల్ల కాలువలో నీరు కలుషితమై చుట్టుపక్కల ప్రజలకు అనారోగ్యాలు పాలయ్యే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. ఇటు రైతు బజారు, ఆటు మాంసం విక్రయాలకు కబేళా ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజల అవసరాలు తీర్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. స్థానికులు డిమాండ్ ను పట్టణ పౌర సంక్షేమ సంఘం బలపరుస్తుందని కన్వీనర్ జె. శేషయ్య తెలిపారు.

# ఆకస్మిక తనిఖీలతో అసాంఘిక శక్తుల ఆగడాలకు అడ్డుకట్ట






**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పోలీసులు ఆదివారం పలు ప్రాంతాల్లోఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.దేశ సరిహద్దుల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, లాడ్జిలు షాపింగ్ కాంప్లెక్స్‌లు,జి జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనుమానితులను, వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కొన్ని ప్రత్యేక అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎస్పి సతీష్ కుమార్ వెల్లడించారు.అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పసిగట్టి, వాటిని నిరోధించాలని నిర్ణయించారుపేలుడు పదార్థాలు, గంజాయి, మద్యం, అక్రమ రవాణాను అడ్డుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తుల చర్యలను అరికట్టడంలో పోలీసులు పక్కాగా వ్యవహరించాలని ఆదేశించారుఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు తమ పోలీస్ బృందాలతో రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్లు,లాడ్జిలు, హెూటళ్ళు, వాహనాల్లో తనిఖీలు నిర్వహించి ప్రయాణికులు , అనుమానితుల లగేజీలు, వాహనాలు, ఇతర వస్తువులను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి, వారి గుర్తింపు కార్డులు, ప్రయాణ గమ్యం, ఉద్దేశ్యం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గుంటూరు జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ వారి దృష్టికి తీసుకొచ్చి శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వారికి సహకరించాలని ఎస్పి సతీష్ కుమార్ సూచించారు.






# ఓ బిడ్డా.. నీ త్యాగం మరువదు ఈ గడ్డ...

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పాకిస్తాన్ ఉగ్రవాదుల గుండెల్లో హడలెత్తించావు.. కడవరకు పోరాడావు.. దేశ రక్షణ నీ ప్రాణాల కన్నా మిన్నగా భావించావు.. ఈ భరత భూమి మీద పడ్డ నీ ప్రతి రక్తపు బొట్టును చూసి ఒక విధంగా భరత జాతి గర్వపడుతోంది.. మరో విధంగా.. నీ మరణాన్ని జీర్ణించుకోలేక ముఖ్యంగా తెలుగుజాతి కన్నీటి సంద్రమౌతోంది.. దేశ సరిహద్దుల్లో వీరమరణం పొందిన జవాను మురళీనాయక్‌కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, హెూం మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, వీరితో పాటు అనేకమంది ప్రజా ప్రతినిధులు, స్వగ్రామ ప్రజలు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అశేష జనవాహిని అధికారులు నివాళి అర్పించారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు వెళ్లి జవాను భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. మురళీనాయక్ తల్లిదండ్రులను మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఓదార్చారు. కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉంటాయని భరోసా కల్పించారు. వారికి రాష్ట్రప్రభుత్వం తరపున రూ.50 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆయన స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లా కేంద్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మురళీనాయక్ కుటుంబానికి ఐదెకరాలతో పాటు 300 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు తెలిపారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేందుకు నిర్ణయించారు. వీరజవాను కుటుంబానికి రూ.25 లక్షల వ్యక్తిగత సాయం చేస్తానని పవన్ హామీ ఇచ్చారు. ఇంకా ఎలాంటి సాయం కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మురళీనాయక్ కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. వీర జవాను మురళి నాయక్ అంత్యక్రియలు కన్నీటి వీడ్కోలు. మధ్య సత్యసాయి జిల్లా కళ్లితండాలో వీరజవాను ముగిశాయి. అంత్యక్రియల్లో మంత్రులు నారా లోకేశ్ అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్, అనిత, సవిత, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, స్థానికులు పాల్గొని నివాళి అర్పించారు. దేశ సరిహద్దులో పాక్ సైన్యంతో పోరాడుతూ ప్రాణ త్యాగం చేసిన శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితాండాకు చెందిన జవాను మురళీ నాయక్ కుటుంబానికి ఏపీ ప్రభుత్వం భారీ ఆర్థికసాయం ప్రకటించింది. ఏపీ ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూ.50 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. మురళీ నాయక్ స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని పవన్ కళ్యాణ్ తెలిపారు. అమరుడైన జవాను మురళీ నాయక్ కుటుంబానికి ఐదెకరాలు భూమి ఇస్తామని ప్రకటించారు. 300 గజాల ఇంటి స్థలంతో పాటు మురళీ నాయక్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేందుకు ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. మురళీనాయక్ కుటుంబానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూ.25 లక్షల వ్యక్తిగత సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కష్టకాలంలో మురళీనాయక్ కుటుంబానికి దేవుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. మురళీనాయక్ స్వగ్రామం వెళ్లిన పవన్ కళ్యాణ్ మురళీనాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. మురళీనాయక్ భౌతికకాయానికి నివాళి అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి ఏ సాయం కావాలన్నా చేసేందుకు కూటమి సర్కార్ సిద్ధంగా ఉందన్నారు. పాకిస్తాన్ ప్రేరేపేత ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఎందరో అమాయకులు బలయ్యారు. ఈ దాడికి ప్రతీకారంగా ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపింది. ఈ క్రమంలో చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. పాక్ దొంగదెబ్బ తీస్తూ, కుయుక్తులు ప్రదర్శిస్తూ సరిహద్దులో కాల్పులకు తెగబడుతోంది. దేశ భద్రత కోసం సరిహద్దులో పోరాడుతూ కొందరు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. అమరులైన జవాన్లలో ఏపీకి చెందిన వీర జవాను మురళీ నాయక్ ఉన్నారు. యువకుడైన మురళీ నాయక్ దేశం కోసం పోరాడుతూ తన ప్రాణత్యాగం చేశారు.

**పోయిరా వీరుడా..!**

- మురళి నాయక్ కు. కన్నీటి వీడ్కోలు
- తరలివచ్చిన మంత్రులు. ఎమ్మెల్యేలు. అధికారులు
- కుటుంబాన్ని ఓదార్చిన పవన్, లోకేష్, అనిత, అనగాని
- మురళి నాయక్ కుటుంబానికి రూ.50 లక్షలు ఆర్థిక సాయం
- డిప్యూటీ సీఎం పవన్ రూ. 25 లక్షలు సాయానికి హామీ

**గ్రామానికి మురళీనాయక్ పేరు..**

ఏపీ ప్రభుత్వం మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. మురళీ నాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సాయం ప్రకటించాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఐదెకరాల వ్యవసాయ భూమి, 300 గజాల స్థలాంలో అర్బన్ ఏరియాలో ఇల్లు కట్టించి ఇస్తాం, కుటుంబసభ్యులకు ఓ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. జిల్లా కేంద్రంలో మురళీ నాయక్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి గౌరవించుకుంటామన్నారు. జవాను స్థానికులకే కాదు రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం. గ్రామానికి మురళీ నాయక్ పేరు పెడతామన్నారు. వీర జవాను మురళీ నాయక్ అంత్యక్రియలకు పలువురు ఏపీ మంత్రులు హాజరయ్యారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, సవిత, అనగాని సత్యప్రసాద్, పలువురు నేతలు సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితాండాకు వచ్చారు. ఆదివారం ఉదయం ఒక్కొక్కరుగా కళ్లితండాకు చేరుకున్న మంత్రులు మురళీనాయక్ తల్లిదండ్రులను ఓదార్చారు. దేశం కోసం బిడ్డను పంపిన తల్లిదండ్రులను అభినందించారు. ఈ కష్టకాలంలో అంతా వారికి మద్దతుగా ఉంటామని, ఏ సాయం కావాలన్నా ప్రభుత్వం చేస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం మురళీనాయక్ అంతిమయాత్ర,, అంతిమ సంస్కారం కన్నీటి వీడ్కోలు మధ్య సాగింది.







18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఫ్రం... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి – సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి – సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ – సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ – సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు – సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ – చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 99493352147
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ – సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ – సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ – సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ – సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు – సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ – సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ – సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ – సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ – సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ – సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ – సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ – సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ – సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ – సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ – సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ – గుంటూరు సిటీ రిపోర్టర్ – సెల్ : 8125309319
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ – సెల్ : 8125125239
జి.బాలాజీ – తాడికొండ రిపోర్టర్ – సెల్ : 9603424824
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ – సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 7396234032
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ – సెల్ : 8309237441
"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.